RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
సోమవారం 08 సెప్టెంబర్ 2025
quicktodaynews.com


# రైతు పోలానికి దారేది?

**భూదారే లేకుంటే గోదారే గతి.భూ బాధితుడి సమస్యను వినేది ఎవరు? పెద్ద మనుషులచుట్టూ తిరిగిన పెడచెవిన పెట్టిన వైనం.నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్న రెవెన్యూ యంత్రాంగం, అధికారులుఅధికారులకు పట్టింపు లేదా?నలుగురు ఆడపిల్లల తండ్రి గోస తీర్చేది ఎవరు?పలుకుబడి లేని ఆ పేద రైతు బాధ పాలకులకు పట్టదా?చెప్పులు అరిగేలా, కాళ్లు కరిగేలా తిరిగినా కనికరించరా? రైతు పై చిన్న చూపు ఎందుకు?న్యాయం చేయాలంటూ రైతు కంట కన్నీరు.సమస్య పరిష్కారం కాకపోతే చావే దిక్కు! అన్న చేతిలో మోసపోయిన తమ్ముడు**

**పాలకుర్తి సెప్టెంబర్ 7(క్విక్ టు డే న్యూస్ ):**



ఆ బక్క చిక్కిన పేద రైతుకు తన వారసత్వంగా వచ్చిన భూమిని, సమానంగా ఎక్కించుకోవడంలో విఫలమైన ఆ రైతు, తన తెలివి తక్కువ తనానికి ఆ అన్న చేతిలో మోసపోయినానని తెలుసుకొని , పెద్ద మనుషులు చుట్టూ, అధికారుల చుట్టూ తిరిగి తిరిగి, అలసిపోయి సొమ్మసిల్లిపోయి, గత్యంతరం లేక మీడియాను ఆశ్రయించడం తప్పని పరిస్థితిలో తప్పలేదు. పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన, యాదనాల కొమరయ్య తండ్రి మల్లయ్య, తనకు ఒక సోదరుడు, తన తండ్రి సంపాదించిన 11 ఎకరాలలో తన వాటాగా, ఐదు ఎకరాల 20 గుంటలు రావాల్సి ఉండగా తన పేరు మీది మూడు ఎకరాలు వచ్చిందని మిగతాది తన అన్న, యాదనాల సోమయ్య,పేరు మీద రావడం జరిగిందని గతంలో గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ జరిగిన పెద్ద మనసులు ఎటువంటి పరిష్కారం కనుగొనలేకపోయారని మండలంలోని ఎమ్మార్వో చుట్టూ, స్థానిక పోలీసు అధికారుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా వారు కనికరం చూపలేదని దురదృష్టవశాత్తు భూమిని పంచేటప్పుడు కూడా తన భూమికి బాటలేకుండా ఉండటంతో, తాను వ్యవసాయం చేసేటప్పుడు ట్రాక్టర్ గాని, ఎడ్లను కానీ తన అన్న పొలం నుంచి రానివ్వకపోవడంతో ఐదేళ్ల నుంచి వ్యవసాయం చేయలేక కూలీనాలి చేసి తన నలుగురి ఆడపిల్లలను పోషిస్తున్నానని కన్నీటి పర్యంతం అయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి న్యాయం చేయాలని ఆ రైతు వేడుకుంటున్నాడు.

## ఈరవెన్ను గ్రామంలో స్మశాన వాటిక ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన

**కాంపౌండ్ వాల్కురెండు లక్షలు మంజూరు.**



**పాలకుర్తి సెప్టెంబర్ 7(క్విక్ టు డే న్యూస్ ):**

పాలకుర్తి మండలం లోని ఈరవెన్ను గ్రామం లో పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరవెన్ను గ్రామంలో కబరస్థాన్( స్మశాన వాటిక) కాంపౌండ్ వాల్కురెండు లక్షలు మంజూరి చేసారని శంకుస్థాపన (భూమి పూజ) చేసారు.ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిర్రు సోమేశ్వర్, మాజీ సర్పంచులు కొమురోజు సోమన్న, ముస్కు చంద్రబాబు, మాజీ ఎంపీటీసీ,సింగిరెడ్డిసతీరెడ్డి,పాలకుర్తి యూత్ ఉపాధ్యక్షుడు గొనె మహేందర్, పాలకుర్తి వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ గొనె అశోక్, తొర్రుర్ మాజీ పిఎసిఎస్ కూస భాస్కర్, సీనియర్ మాజీ ఉపసర్పంచ్ అనంతుల వెంకటేశ్వర్లు, అనుముల రమేష్ ముస్కు కేశవ రామ్, అనుముల కుమార్, కొడుశాల బాబు గోరంతల ఎల్లస్వామి, గ్రామ యూత్ అధ్యక్షులు ముస్కు రాము యూత్ నాయకులు ముస్కు శ్రీకాంత్, హబీబ్, అహ్మద్ తదిరులు పాల్గొన్నారు

## సేవాలాల్ మహారాజ్ మాల ధారణ



**శివ్వంపేట సెప్టెంబర్ 7 (క్విక్ టు డే న్యూస్)**

శివ్వంపేట మండలం భిక్యా తండాలో శ్రీ సేవాలాల్ మహారాజ్, జగదాంబ మాత మాలాధారణ కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు సూర్యం చౌహాన్ ఆధ్వర్యంలో 11 మంది గిరిజన యువకులు మాల ధారణ చేశారు. 21 రోజులపాటు పూజలు చేసిన అనంతరం మహారాష్ట్రలోని పొరాదేవి ఆలయంలో మాల విరమణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తండా వాసులు చెప్పారు.

## మాజీ మంత్రి కలిసిన జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు

**శివ్వంపేట సెప్టెంబర్ 7 (క్విక్ టు డే న్యూస్)**



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, ప్రస్తుత సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తో కలిసి మాజీమంత్రి హరీష్ రావును హైదరాబాదులోని కోకాపేటలోని ఆయన నివాసంలో మెదక్ జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ బాయ్ మర్యాదపూర్వకంగా కలిశారు. వీరితోపాటు శివ్వంపేట మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, నర్సాపూర్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకటరెడ్డి, మరియు శివ్వంపేట మండలంలోని బి పార్టీ ముఖ్య నాయకులు మాజీ మంత్రి హరీష్ రావును కలిశారు.

# మెగా హెల్త్ క్యాంపుతో జర్నలిస్టు కుటుంబాలకు మేలు

**-టీయూడబ్ల్యూజే ఐజేయూ డివిజన్ అధ్యక్షుడు రేసోజు సాయిబాబు**

**అచ్చంపేట.**

జిల్లా కేంద్రంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత మెగా హెల్త్ క్యాంపు తో జర్నలిస్టు కుటుంబాలకు మేలు జరగనుందని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు రేసోజు సాయిబాబు , కొండపల్లి వెంకటయ్యలు అన్నారు. ఆదివారం అచ్చంపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. జిల్లాలోని జర్నలిస్టు కుటుంబాలకు ఆరోగ్యపరంగా భరోసా కల్పించాలనే లక్ష్యంతో ఈ నెల 10న నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో హైదరాబాద్ మలక్ పేట యశోద హాస్పిటల్ వారి సౌజన్యంతో మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. హెల్త్ క్యాంపుకు జర్నలిస్టుల తో పాటు జర్నలిస్టు కుటుంబాలు హాజరై వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ మెగా హెల్త్ క్యాంపులో కార్డియాలజీ, ఆర్థోపెడిక్ న్యూరాలజీ, గైనకాలజీ ,జనరల్ మెడిసిన్, టుడికో, బిపి ,రాండమ్ బ్లడ్ షుగర్ టెస్ట్ , వివిధ వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు ఉచితంగా మందులు (మెడిసిన్ )ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని జర్నలిస్టు కుటుంబాలు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. అలాగే వైద్య శిబిరం నిర్వహించడానికి ముఖ్య కారకులైన యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల ఐక్యత కోసం, యూనియన్ బలోపేతం కోసం పలు కార్యక్రమాలు చేస్తున్నందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు. తెలిపారు. ఉత్సాహంగా ఉన్న జిల్లా కమిటీ ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపడుతున్నందుకు వారికి అనుబంధంగా ఉంటున్న ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా



కార్యవర్గానికి అచ్చంపేట నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అచ్చంపేట నుండి ఉచిత మెగా శిబిరానికి అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. యూనియన్ కతీతంగా వర్కింగ్ జర్నలిస్టులు అందరు కూడా ఈ మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. సమావేశంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా ఉపాధ్యక్షుడు బాలరాజు, కోశాధికారి శ్రీధర్, డివిజన్ కోశాధికారి లక్ష్మీపతి, సహాయ కార్యదర్శి రమేష్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, ఈసీ మెంబర్లు రవి, జర్పుల రవి, డివిజన్ నాయకులు ఆంజనేయులు, నారాయణరావు , సహజానందం ,సాదిక్ ,జంగయ్య, రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన భాజపా జెండా ఎగురవేయాలి....

**భాజపా గ్రామ స్థాయి నాయకుల సమావేశం**

**ప్రతీ గ్రామంలో ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలలో భాజపా జెండా ఎగురవేయాలి.**

**కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భాజపా వైపు చూస్తున్నారు.**

**పాలకుర్తి సెప్టెంబర్ 7(క్విక్ టు డే న్యూస్ ):**

పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామంలో భాజపా గ్రామ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం గ్రామ అధ్యక్షులు ముస్కు ఉప్పలయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల సంయోజక్ వడ్లకొండ రవి పాల్గొని ప్రతీ గ్రామంలో ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలలో భాజపా జెండా ఎగురవేయాలని ,ఆ దిశగా ప్రతీ కార్యకర్త పని చేయాలని అన్నారు.గ్రామీణ ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై భాజపా వైపు చూస్తున్నారని ,ప్రజలని కమలం గుర్తుకు వోట్ వేస్తే గ్రామం అభివృద్ధి చెందుతుంది అని అవగాహన కల్పించాలని అన్నారు,ఈ కార్యక్రమం ఎంపీటీసీ ప్రవాస్ యోజనలో భాగంగా జరిగిందని దీనితో పాటు ఈరవెన్ను, గూడూరు,తిరుమలగిరి,పాలకుర్తి గ్రామాలలో




చాయిపే చర్చా,దేవాలయ సందర్శన, మండల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాజపా రాష్ట్ర నాయకులు దొంగరి మహేందర్,జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, మండల అధ్యక్షులు మారం రవికుమార్,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు ,పెనుగొండ సోమేశ్వర్,జిల్లా నాయకులు కాసోజు సమ్మయ్య చారి,మండల ఉపాధ్యక్షులు కొడిశాల యాదగిరి,లకావత్ రవి,అమరేందర్, ఈర్ల రాజు, శ్రీనివాస్,శంకర్,వినయ్,సతీష్, నాయకులు పాల్గొన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న దిలీప్ కుమార్

**తెలంగాణ అల్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సుధా హై స్కూల్ పాధ్యాయుడు దిలీప్ కుమార్ (తెలుగు పండిట్ ). ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ఇచ్చిన టీపీటిఏ స్టేట్ ప్రెసిడెంట్ చందర్ లాల్ నాయక్ చౌహాన్,వరంగల్ పశ్చిమఎమ్ ఎల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కేయు అసిస్టెంట్ ప్రొఫెసర్.నేను మరింత ఉత్సాహంగా, మరింత అంకితభావంతో పని చేస్తాను.మా నాన్నగారే నా స్ఫూర్తి నా మొదటి గురువు మా నాన్నే -దిలీప్**




హన్మకొండ సెప్టెంబర్ 7(క్విక్ టు డే న్యూస్ ) తెలంగాణ అల్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ హర్ష ఏసి కన్వెన్షన్ హాల్ ఏ ర్పా టు చే సి న గు రు వు పూ జో త్స వం ఫౌండర్, స్టేట్ ప్రెసిడెంట్ చందర్ లాల్ నాయక్ చౌహన్ మాట్లాడుతూ నియోజకవర్గ వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నమిండ్ల శ్రీనివాస్ టి పి సి సి రాష్ట్ర ఉపాధ్యక్షులు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ అనిల్ కుమార్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు ముకుందం హనుమకొండ జిల్లా అధ్యక్షులు చందన్ ప్రకాష్, చంద్రమోహన్,రాష్ట్ర ఉపాధ్యాయ వృత్తిని ఎంచుకున్నటువంటి సోదర సోదరీమణులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో 5 సెప్టెంబర్ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం ప్రభుత్వ ఉపాధ్యాయులను మాత్రమే ఉత్తమ ఉపాధ్యాయులుగా సత్కరిస్తుందని . ప్రైవేటు ఉపాధ్యాయులను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వం, మాకు మేమే ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు ఇచ్చుకుంటామని గత మూడు సంవత్సరాలుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ ప్రైవేట్ టీచర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రైవేట్ టీచర్లకు ఉత్తమ ఉపాధ్యాయులు గా అవార్డులు ఇస్తున్నారు. అందులో భాగంగా పాలకుర్తి మండల కేంద్రం నుండి సుధా హై స్కూల్లో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న, గత పది సంవత్సరాలుగా తన బోధనా పటిమతో విద్యార్థులను ఆకర్షిస్తూ, తనదైన శైలిలో విద్యాబోధన చేస్తూ ఎందరికో స్ఫూర్తి నింపుతున్న దిలీప్ కుమార్ ను ఉత్తమ తెలుగు ఉపాధ్యాయునిగా ఎంపిక చేసారు.ఆదివారం రోజు హనుమకొండలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును తీసుకున్నారు. ఈ సందర్భంగా దిలీప్ కుమార్ మాట్లాడుతూ. ఈ అవార్డు నా యొక్క బాధ్యతను పెంచిందని, నా వంతుగా విద్యార్థుల అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడ తానని నా జీవిత ప్రయాణంలో నాకు మద్దతునిచ్చిన నా కుటుంబ సభ్యులకు మా నాన్నగారే నా స్ఫూర్తి నా మొదటి గురువు మా నాన్నే ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారని నేను ఆయన బాటలోనే ఉపాధ్యాయ వృత్తి కి వచ్చానన్నారు. కష్టకాలంలో తోడుగా నిలిచిన సహోద్యోగులకు, మరియు ఈ రోజు నన్ను ఈ స్థాయిలో నిలబెట్టిన నా ప్రియమైన విద్యార్థులకు నా ప్రత్యేక కృతజ్ఞతలు.ఈ అవార్డు నాకు దక్కిన గౌరవమే కాదు, భవిష్యత్ తరాలకు మరింత మెరుగైన విద్యను అందించాలనే నా బాధ్యతను పెంచిందని ఉపాధ్యాయులకు స్ఫూర్తినిచ్చేలా నేను నిరంతరం కృషి చేస్తానని ఇలాంటి గుర్తింపు ఇంకా ఎక్కువ మంది ఉపాధ్యాయులకు దక్కాలని ఆకాంక్షిస్తున్నానని “నేను మరింత ఉత్సాహంగా, మరింత అంకితభావంతో సేవ చేస్తానని అన్నారు.ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య అభినదించారు.సుధా హై స్కూల్ ప్రిన్సిపాల్ రాపాక విజయ్ దిలీప్ కుమార్ ను అభినందించారు. ఈ అవార్డు రావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు నీలిమ, భాస్కర్,సురేష్,నరేష్, విజయ్,శరత్ సతీష్,క్రాంతి ,విజయ, సదా, శైలజ, అనూష, మౌనిక, రమ్య, శిరీష, మమత, జయశ్రీ, చైతన్య, అనిత, నిర్మల,హర్షం వ్యక్తం చేశారు.



## వినాయక లడ్డూను దక్కించుకున్న దేవన బోయిన నరేందర్



**శివ్వంపేట సెప్టెంబర్ 7 (క్విక్ టు డే న్యూస్)**

శివ్వంపేట మండల కేంద్రంలోని కోదండరామస్వామి దేవాలయంలో శ్రీరామ్ నగర్ కాలనీ చిన్నారులు ఏర్పాటు చేసిన వినాయకుని 11 రోజులపాటు వెదమంత్రాలతో పూజారిచే ప్రతిరోజు ప్రత్యేక పూజలు జరిపించారు. అందులో భాగంగా వినాయకుని నిమజ్జనం సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయకుని లడ్డూను వేలం పాటలో దేవన బోయిన నరేందర్ ముదిరాజ్ దక్కించుకున్నారు. వీరిని శివ్వంపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ రాజిపేట పద్మా వెంకటేశ్వర్ ముదిరాజ్ శాలువతో ఘనంగా సన్మానించి పవిత్రమైన వినాయకుని లడ్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు దేవన బోయిన శంకర్, దేవన బోయిన వెంకటేశం, రుస్తుంపేట సాయి, రాజిపేట శ్రీకాంత్, గొల్ల ఆంజనేయులు, రుస్తుంపేట రమేష్, రుస్తుంపేట భాస్కర్, మరియు వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ద

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ప్రత్యేక పూజలు

**శివ్వంపేట సెప్టెంబర్ 7 (క్విక్ టు డే న్యూస్)**


మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని సికింద్లాపూర్ గ్రామ శివారులో కొలువైన లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి మెదక్ జిల్లాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దేవాలయంలో స్వామి వారిని దర్శించుకొని లక్ష్మి నరసింహస్వామి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొండపై ఉన్న దేవా లయానికి భక్తులు కాళినడకన చేరుకొని స్వామివారిని ఒడిబియ్యం, పట్టు వస్త్రాలు, తలనీలాలు సమర్పించారు. కింద దేవాలయంలో స్వామివారిని అభిషేకం, అర్చనలతో పాటు లక్ష్మీనరసింహ్మాస్వామి వారి కల్యాణం, వ్రత మండపంలో సమూహిక సత్యనారాయణస్వామి పత్రాలు నిర్వహించి,ఆలయం పక్కన ఉన్న గుండంలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు.క్యూలైన్ల వద్ద భక్తులను ఎట్లాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తునం అని ఆలయాల ప్రధాన అర్చకుడు. దనుంజయ శర్మ ఈవో శశిధర్ తెలిపారుద

## యువకుడు అదృశ్యం.. కేసు నమోదు

**శివ్వంపేట సెప్టెంబర్ 7 (క్విక్ టు డే న్యూస్)**

శివ్వంపేట మండలం గుండ్లపల్లికి చెందిన ఉప్పునూతల నాగరాజు (34) అనే యువకుడు హైదరాబాద్ అదృశ్యమైనట్లు ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపారు. గత నెల 28న పనుల కోసం హైదరాబాద్ వెళ్లిన నాగరాజు కనిపించకుండా పోయాడని, అతని భార్య మమతతో గొడవలు జరిగి పుట్టింటికి వెళ్లినట్లు పోలీసులు చెప్పారు. తల్లి మనమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## శ్రీ సహకార ఆంజనేయ స్వామి ఆలయం మూసివేత



**శివ్వంపేట సెప్టెంబర్ 7 (క్విక్ టు డే న్యూస్)**

శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కల శివారులోని చాకరిమెట్ల శ్రీ సహకార ఆంజనేయ స్వామి ఆలయం చంద్రగ్రహణం పురస్కరించుకొని మూసివేసినట్లు ఆలయ ఈవో శ్రీనివాస్ తెలిపారు. చంద్రగ్రహణం పురస్కరించుకొని శ్రీ సహకార ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మధ్యాహ్నం 12 గంటలకు ఆలయ ద్వార బంధనం చేసినట్లు వివరించారు. తిరిగి సోమవారం ఉదయం 7 గంటల నుంచి ఆలయ సంప్రోక్షణ అనంతరం భక్తుల దర్శనానికి అనుమతిస్తున్నట్లు తెలిపారు.

## శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం మూసివేత

### సంపూర్ణ చంద్రగ్రహణం సందర్భంగా కవాట బంధనం.

### కవాట బంధనం చేసిన సుపరెండేంట్ వెంకటయ్య.

**పాలకుర్తి సెప్టెంబర్ 7(క్విక్ టుడే న్యూస్ ):**



పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రముఖ ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన కోరిన కోరికలు తీర్చే స్వయంభు శ్రీ చండికా సమేత సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం చంద్రగ్రహణం సందర్భంగా కవాట బంధనం చేసిన సుపరెండేంట్ వెంకటయ్య, ఆలయ అర్చకులు డి వి ఆర్ శర్మ,దేవగిరి అనిల్ శర్మ,ఆలయ సుపరెండేంట్ వెంకటయ్య,ఆంజనేయులు.

## పలువురి నాయకుల కుటుంబ సభ్యులను పరామర్శించిన వేముల వీరేశం






**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 7( క్విక్ టుడే న్యూస్)**

ఇటీవల నార్కట్ పల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల రాములు అనారోగ్య కారణంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను ఆదివారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం కూడా అందజేశారు. షాపల్లి గ్రామం మాజీ సర్పంచ్ సిద్ధగోని స్వామి గౌడ్ సోదరి ఇటీవల అనారోగ్య కారణంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను కూడా ఆదివారం పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, జేరిపోతుల భరత్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, సట్టు సత్తయ్య, గడ్డం పశుపతి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు డ్యూటీని సక్రమంగా నిర్వర్తించకుంటే చర్యలు తప్పవు

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

ఎలక్ట్రికల్, ఇరిగేషన్, నేషనల్ హైవే, రోడ్డు భవనాల అధికారుల తో సమీక్ష సమావేశం





**మిర్యాలగూడ, సెప్టెంబర్ 07 (క్విక్ టుడే న్యూస్)**

మున్సిపల్ కార్యాలయం నందు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహిస్తున్న, పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి మున్సిపాలిటీ, పబ్లిక్ హెల్త్, ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న, పలు శాఖల పనుల పై రివ్యూ తీసుకొని, వాటిని త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అధికారులు సామాజిక బాధ్యతతో పనిచేయాలని అన్నారు. అధికారులు అంటే నిబద్దత కలిగి ఉంటారు. అనే సందేశం ప్రజల్లోకి తీసుకొని పోవాలన్నారు. రాజకీయ నాయకులు ఎంత చేసినా, ప్రభుత్వం ఎంత చేసినా, అధికారులు సక్రమంగా పనిచేయకపోతే వ్యవస్థలో మార్పులు రావని అన్నారు. మా రాజకీయ నాయకుల కంటే అధికారుల బాధ్యత చాలా ప్రధాన మైనది. రాజకీయ నాయకులు కొంత కాలం మాత్రమే ఉంటారు. పదవులు శాశ్వతం కాదు. అధికారులు మాత్రం శాశ్వతంగా ప్రజల తరుపున పనిచేయాల్సి ఉంటుంది అని అన్నారు. ఎవరైనా తమ డ్యూటీ సరిగా చేయకపోతే వెంటనే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల ఉన్నత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్పి మండల కమిటీ ఎన్నిక

**మాడుగులపల్లి, సెప్టెంబర్ 07 (క్విక్ టుడే న్యూస్)**

ధర్మ సమాజ్ పార్టీ, డిఎస్పి మండల నూతన కమిటీని డిఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు, అన్ని మండలాలలో నూతన కమిటీల ఏర్పాటులో భాగంగా, ఆదివారం నియోజకవర్గం ఇంచార్జి తరి యల్లయ్య ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులుగా జిల్లా నగేష్ మహారాజ్ ను ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా రవి మహారాజ్, ప్రధాన కార్యదర్శిగా బాలరాజు మహారాజ్, కార్యవర్గ సభ్యులుగా చిట్యాల క్రాంతి మహారాజ్, మట్టయ్య, సందీప్ మహారాజ్, కోశాధికారిగా చందు మహారాజ్, లనుసభ్యులుగా కిరణ్, కార్తిక్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ధర్మసామాజ్ పార్టీమండల అధ్యక్షునిగా నన్ను ఎంపిక చేసినందుకు ప్రతిఒక్కరికి ధన్యవాదములు, పార్టీ అభవృధి కొరకు బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల పై పోరాడుతానని తెలిపారు.



## ప్రతీ రైతుకు యూరియా అందిస్తాం

### రైతులకు ఎమ్మెల్యే భరోసా

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 07 (క్విక్ టుడే న్యూస్)**





యూరియా కొరతతో రైతులు పడుతున్న ఇబ్బందుల నియంత్రణకు శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అగ్రికల్చర్ ఏవో, ఏఈవో, సీఈఓ ఇతర అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రతీ రైతుకు, ప్రతీ ఎకరాకు యూరియా అందేవిధంగా ప్రతిఒక్కరం కృషి చేయాలి అన్నారు. బ్లాక్ మార్కెట్ దళారులకు యూరియా అమ్మిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులను ఇబ్బందులు పెట్టేందుకు కేంద్రం యూరియా కొరత సృష్టిస్తూన్న కుట్రలను తిప్పి కొట్టె విధంగా మనకి వచ్చిన యూరియాను అవసరమైన ప్రతీ రైతుకు అందేవిధంగా ఒక ప్రణాళికతో చేయాలి అన్నారు. రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం, ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, రైతుల పక్షాన ఉండి రైతులకు అండగా ఉంటామని అన్నారు.